ChimataMusic.com
Patha Patala Parnasala

# మెరిసే మేఘ మాలికా.. ఉరుములు చాలు చాలిక

చిత్రం: దీక్ష (1974)

పాడినవారు: బాలు

సంగీతం: పెండ్యాల నాగేశ్వరరావు

గీత రచయిత: సి. నారాయణ రెడ్డి

---

పల్లవి:

మెరిసే మేఘ మాలికా.. ఉరుములు చాలు చాలిక

చెలితో మాటలాడనీ.. వలపే పాట పాడనీ.. వలపే పాట పాడనీ

మెరిసే మేఘ మాలికా.. ఉరుములు చాలు చాలిక

చరణం 1:

కమలాలే నా రమణి నయనాలై విరిసే

ChimataMusic.com
Patha Patala Parnasala

అద్దాలే నా చెలియ చెక్కిళ్ళై మెరిసే

ఆ నయనాల కమలాలలోనా.. నా జిలుగు కలలు చూసుకోనీ

ఆ అద్దాల చెక్కిళ్ళలోనా.. నా ముద్దులే దాచుకోనీ

మెరిసే మేఘ మాలికా.. ఉరుములు చాలు చాలిక

చరణం 2:

మధుమాసం చెలి మోవిని దరహాసం చేసే

చలి జాబిలి చెలి మోమున కళలారబోసే

ఆ దరహాస కిరణాలలోనా.. నన్ను కలకాలం కరిగిపోనీ

ఆ కళల పండు వెన్నెలలోనా.. నా వలపులన్ని వెలిగిపోనీ

మెరిసే మేఘ మాలికా..